RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 15 పేజీలు: 04 ఆదివారం 29 జూన్ 2025

## నన్ను రెచ్చగొట్టొద్దు...



మన సాక్షి గొంతుక డెస్క్ నేను బలహీనుడినా.. బలవంతుడినా అనేది అందరికీ తెలుసు. నన్ను రెచ్చగొట్టొద్దు. నేను రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వచ్చా. కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేస్తారో లేదో ఆయనే తేల్చుకోవాలి. బీసీలను గౌరవించాలని కోరా. నేను దేనికి భయపడను. సీఎం, పీసీసీ అంటే గౌరవం ఉంది. మళ్ళీ అవసరం వచ్చినప్పుడు వరంగల్‌లో మాట్లాడుతా' అని కొండా మురళి పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గాంధీభవన్‌కు చేరుకుని క్రమశిక్షణ కమిటీతో భేటీ అయ్యారు. కమిటీకి 15 పేజీలతో కూడిన నివేదికను అందజేశారు. గతంలో కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ వివరణ కోరిన నేపథ్యంలో 15 పేజీల లేఖను సమర్పించినట్లు తెలుస్తోంది. కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డిపై కమిటీకి ఫిర్యాదు చేశారు కొండా. ఉమ్మడి వరంగల్‌లో ప్రతీ నియోజకవర్గంలో జరుగుతున్న అంశాలపై నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది. కడియం, రేవూరి, నాయినిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కొండా మురళి కోరుతున్నారు

## ఏపీలో మహిళలకు గుడ్ న్యూస్...

### ఆగస్టు 15 నుంచి మరో కొత్త స్కీం అమలు ...

### సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు




మన సాక్షి గొంతుక డెస్క్ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేకపోయినా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట మేరకు.. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగంగా మరో పథంక అమలుకు శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిపారు.ఇదే అంశంపై ఆయన శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగినట్టుగా బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. ఇందుకు కొత్త బస్సులు కొనడం లేదా అవసమైతే అద్దెకు తీసుకోవడం వంటివి చేయాలని సూచించారు.



## పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తారు..?

మన సాక్షి గొంతుక డెస్క్ పసుపు బోర్డును ఇంకెన్నీ సార్లు ప్రారంభిస్తారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఆదివారం కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు.పర్యటన సందర్భంగా నిజామాబాద్ లో పసుపుబోర్డును ఆయన ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ.. బిజెపి నాయకులపై ఫైరయ్యారు. ఇప్పటికే రెండుసార్లు పసుపుబోర్డును ప్రారంభించారని..మూడోసారి ప్రారంభించేందుకు అమిత్ షా వస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్.. ఈ విషయం చెప్పకుండా అమిత్ షాను ఇక్కడికి తీసుకువస్తున్నారేమోనని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని పసుపు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే పసుపుబోర్డుకు చట్టబద్ధత కల్పించాలని కవిత అన్నారు.

## హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్..!

మన సాక్షి గొంతుక డెస్క్ 'హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు రిలీజ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయానికి పిలుపునిచ్చారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం కార్యక్రమంకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది.నిరుద్యోగుల ఛలో సచివాలయంకు సిపిఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారు. బీఆర్ఎస్ హయంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా కేసీఆర్ చొరవ తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్ లో ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు.






## హైదరాబాద్‌లో ఎంటైన్ జీసీసీ

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్(జీసీసీ)ని ప్రారంభించింది.2 వేల సీటింగ్ కెపాసిటీతో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్‌కు సంబంధించి కార్యకలాపాలు సాగనున్నాయి. ఈ నూతన సెంటర్‌లో 3,400 మంది ప్రతిభ కలిగిన ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. గ్రూపు గ్లోబల్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, టెక్నాలజీ సర్వీసులు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్ ప్లాట్‌ఫాం, డిజైనింగ్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఈ సెంటర్‌లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది.

## సింగరేణి విద్యుత్తు ప్రాజెక్టుల్లో వేగం పెంచండి

- నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి
- ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు
- సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం




మన సాక్షి గొంతుక డెస్క్ సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత




వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారుపథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్,%అ% పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సిపిఎం పార్టీ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవన్ లో 30 జూన్ 2025 సోమవారం రోజు నిర్వహించే సిపిఎం పార్టీ సభ్యుల నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని రేగులగడ్డ గ్రామంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య పార్టీ సభ్యులు పాల్గొన్నారు





## పంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్ట్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి మండలంలో పంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు హైదరాబాదులో పంచాయతీ కార్మికులు నిర్వాహమును ఆందోళన కార్యక్రమానికి మండలం నుంచి కార్మికులు తరలి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు ప్రభుత్వం జీరో వన్ జీరో పద్దు కింద వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు సిఐటియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ లక్ష్మణ్ బాలమల్లు సుధాకర్ స్వరూప మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు

## బిసి డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలను మంచిరియల్ లోనే కొనసాగించాలని కలెక్టర్ కి వినతి పత్రం

## అందజేసిన బిజెపి నాయకులు





మనసాక్షి గొంతుక మంచిర్యాల్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 మరియు 2024 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 నూతన బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా మంచిర్యాల జిల్లాకు ఒక బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కేటాయించడం జరిగింది కానీ దాన్ని గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది మంచిర్యాల జిల్లాలో బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇక్కడ ఉన్న బడుగు మరియు బలహీన వర్గాల విద్యార్థులు దాదాపు 150 నుండి 200 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లి చదువుకోవడంతో పాటు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు దీనితో తల్లిదండ్రులకు ఆర్థిక భారం మరింత ఎక్కువ అవుతుందని ఈ విషయమై గతంలో కూడా భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన దాఖలు ఉన్నాయి కావున ఇప్పటికైనా మంచిర్యాల జిల్లా లో ఉన్న బీసీ విద్యార్థులందరికీ న్యాయం జరిగేలా బిసి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను మంచిర్యాలకు రప్పించే విధంగా ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అశ్విన్ రెడ్డి మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో పి.వి.నరసింహారావు కి నివాళులు. ....



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 28 ( మన సాక్షి గొంతు క :భారత మాజీ ప్రధాని,భారతరత్న పి.వి.నరసింహారావు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ బహుభాషావేత్త,రాజకీయకోవిధుడు,ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు,తెలంగాణ నుండి తొలి ప్రధానిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించి భావితరాలకు ఆదర్శప్రాయుడుగా పి.వి గారు నిలిచారని కొనియాడారు నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,యువత అధ్యక్షుడు సూర్యవంశం.గిరి,చిట్యాల.రాము,గౌడ్ నాయక్,సునీల్ వాల్మీకి,చంద్రశేఖర్,నందిమల్ల.సుబ్బు,లక్ష్మణ్,అమర్నాథ్,వినోద్,అలీం,మహమూద్,తోట.శ్రీను తదితరులు ఉన్నారు.

# దేశంలో రైతులను అక్కున చేర్చుకున్న మొట్ట మొదటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం







ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని మొర్రాయిపల్లె గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారుబి కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారుఅలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారుబిసన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారుబిసబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారుబికాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారుబిఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి -నర్సింలు జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మొర్రాయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు రాగం కుమార్ మహిళా మండల అధ్యక్షురాలు అనిత సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ స్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు మొర్రాయిపల్లె గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారుబి



## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూన్ 28 , (మనసాక్షి గొంతుక): చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామి వారి వార కల్యాణం వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ పట్టణాలు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. దేవస్థాన అంగడి ఆవరణలో భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకై హైదరాబాద్ వాస్తవ్యులు మేకల వంశీ, సునీల్ రెడ్డి మాధవిలత రూ 80,000 ల విరాళం ఈవోకు అందజేశారు. అనంతరం హైదరాబాద్, వరంగల్ కు చెందిన నిబానపూడి అఖిల్ శర్మ పనితకల్యాణి, మేర్గు నవీన్ వీణా, విశ్వతేజ దాతల సహకారంతో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈవో లక్ష్మీ ప్రసన్న, ధర్మకర్త మండలి సభ్యులు, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గొలి రాజశేఖర్, గణగోని రమేష్, సిబ్బంది మోహన్, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరెవెల్స్ మరియు వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ

### కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గమన సాక్షి గొంతుక జూన్ 28 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని కౌసల్య కాలనీ లోని చిల్డ్రన్స్ పార్క్ లో నీరు లేక ఇబ్బంది పడుతున్నామని గత నేల లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దుస్థితి తీసుకెళ్లిన మరుక్షణంలోనే సదరు అధికారులతో మాట్లాడి నూతన బోరెవెల్స్ మంజూరు చేయించి తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ 10,000 ఇప్పించడం జరిగింది. కావున ఈరోజు నూతన బోరెవెల్స్ మరియు వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి




ఎన్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి . అనంతరం కాలనీ అసోసియేషన్ వారు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కృష్ణ యాదవ్,వేణు గోపాల్ రెడ్డి, నవీన్, హరీష్ రెడ్డి, గంగ రెడ్డి, సంతోష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ప్రసాద్ రావు, వెంకట్ రెడ్డి, రంజిత్, నాగేశ్వర్ రెడ్డి మరియు కాలనీ అసోసియేషన్ వాసులు పాల్గొన్నారు.



## మంత్రి పదవి పై ఉన్న శ్రద్ధ వంద పడకల ఆసుపత్రి పైన ఎందుకు లేదు

### మంత్రి వివేక్ వెంకటస్వామి ని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్

మనసాక్షి గొంతుక : చెన్నూర్ చెన్నూర్ నియోజకవర్గం నిర్మాణం లో వున్నా వంద పడకల ఆసుపత్రి ని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ సందర్శించారు వారు మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు ఎందుకు గడప దాటడం లేదు అని బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మంత్రి వివేక్ వెంకటస్వామి ని ప్రశ్నించారు వంద పడకల ఆసుపత్రిని డెబ్బై పడకల ఆసుపత్రి గా కుదించే కుట్ర జరుగుతుందని అలా జరిగితే ప్రజల పక్షాన ఉండి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహా రావ్ జయంతి సందర్బంగా ని వాళులర్పించి న... కాంగ్రెస్ శ్రేణులు

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 28 (మన సాక్షి గొంతు క :) వనపర్తి పట్టణంలోని నేడు భారతదేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి జయంతి సందర్భంగా శనివారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పివి నరసింహారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఉమ్మడి గోపాల్పేట్ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ పరశురాం నక్క రాములు యాదయ్య ఎల్ఐసి కృష్ణ జీజే శ్రీనివాసులు చుక్క రాజు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆర్టిఏ మెంబర్ మహమ్మద్ జాంగిర్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి మండల నాయకులు రఘుపతిరావు మైనార్టీ నాయకులు మహమ్మద్ వసీం అస్లం ఇర్ఫాన్ మహమ్మద్ పాషా షేక్ బషీర్ జమీల్ ఎండి ఆరిఫ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ గౌడ్ కార్తీక్ నారాయణ వాకిటి నారాయణ నందిమల్ల కిషోర్ గోపి సాగర్ భాస్కర్ నరేష్ సాగర్ క్యాంప్ ఆఫీస్ సిబ్బంది ప్రసాద్ అంబటి రమేష్ ఖాదర్ నరేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 జూన్ 2025

# జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సందర్శించిన

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్






మన సాక్షి గొంతుక జూన్ 28 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధిహైదరాబాద్ మల్లాపూర్ జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల విన్నపం మేరకు లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కార్మిక యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలపై కంపెనీ ఎండీ తో మాట్లాడడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు కార్మికులతో కలిసి ఐ ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించారు..లిఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ అగ్రిమెంట్, ఎంప్లాయిస్ ఇంక్రిమెంట్ వాటిపై కంపెనీ ఎండీ శ్రీనివాస్ గారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.. కార్మికుల, కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాడుతు.. కార్మికుల అభివృద్ధికి దోహదపడతానన్నారు..కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ గారు ఎల్లప్పుడు మాకు అండగా ఉంటారని జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చంద్రమౌళి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వివిఎన్ మూర్తి, కె. ప్రవీణ్, ట్రెజరర్ బాలకృష్ణ,జాయింట్ సెక్రెటరీ బాబు కుమార్ మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కు అందజేత

జూన్ 29 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రానికి చెందిన ఎండీ యూసుబి అనారోగ్యంతో బాధపడుతూ,అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి కి దరఖాస్తు చేసుకున్నారు,దీనిపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ?5,00,000 ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది,ఈ చెక్కును ఆమె కుటుంబానికి ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చేలా మానవతా విలువలతో కూడిన పాలన అందించడమే మా లక్ష్యం ఎవరూ ఆరోగ్య సమస్యల వల్ల అప్పుల బారిన పడకుండా, ఆర్థిక భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,ఎండీ కరీం, ఎండీ జమాల్,ఎండీ షానూర్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు,



## ఘనంగా మహేంద్ర నాథ్ యాదవ్

# జన్మదిన వేడుకలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 28 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సందవేణి మహేంద్ర నాథ్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,శనివారం భీమారం మండల కేంద్రంలో డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్,నియోజకవర్గం అధ్యక్షులు పోతం సమ్మయ్య యాదవ్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సందవేణి మహేంద్ర నాథ్ యాదవ్. జన్మదిన వేడుకలు ఘనంగా గుడ్ మార్నింగ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం పాఠశాల విద్యార్థులకు పలకలు పెన్నులు పెన్సిల్స్ నోట్ బుక్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల పాలిట పెన్నిధి అన్నా అంటే నేను ఉన్నా అంటూ ఆపదలో రాత్రి పగలు తేడా లేకుండా ఆదుకునే ఆపద్బాంధవుడు గొప్ప వ్యక్తి ఎన్ని అడ్డంకులు ఉన్న పేద ప్రజల మధ్యలో సంతోషంలో ఉన్న బాధ ఉన్న ఆయన ముఖంలో చిరునవ్వు తగ్గకుండా ప్రజలు అంటే అంత ప్రేమ అని వారు పేర్కొన్నారు. కులం మతం అనే బేధం లేకుండా పేదల మధ్యనే సేవలు చేస్తూ నియోజవర్గ పేద ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు మహేంద్ర నాథ్ యాదవ్ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని యాదవ సంఘం తరఫున ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో గుడ్ మార్నింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు పోతం సమన్న యాదవ్, మండల కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సోషల్ మీడియా మహేష్ యాదవ్,కేశవేణి సత్యనారాయణ యాదవ్, దార వేణి తిరుపతి యాదవ్ బోయిని శ్రీనివాస్ యాదవ్, గాదె తిరుపతి యాదవ్,చవ్వ శివ,కొక్కుల నరేష్,కొత్త సత్తిరెడ్డి యాదవ్,జాడి రాజు, పేగ సతీష్,కిరణ్,పవన్ కళ్యాణ్,రాజు యాదవ్ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రులకు స్వాగతం

# పలికిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధిగద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, పారిశ్రామిక మత్స్యకారులు యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గద్వాల ఎమ్మెల్య బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం, జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జానపద వృత్తి కళాకారులసమస్యల పరిష్కారం కై చలో కలెక్టరేట్

జూన్ 28 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు,పల్లెర్ల గ్రామంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు 5వేల,రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లేనియెడల జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారు కళాకారులైనటువంటి చిందు యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు,ఈ కార్యక్రమం లో రైతు సంఘం సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల అధ్యక్షులు రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాయిని యాది రెడ్డి,గుణబోయిన స్వామి,గొర్ల కాపరి జిల్లా కమిటీ సభ్యులు సిఐటియూ నాయకులు కొమ్ము ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు,అనంతరం నూతన ప్రజానాట్యమండలి ఆత్మకూరు మండల అధ్యక్ష కార్యదర్శులుగా సంఘపాక స్వామి,ఎల్లంకి స్వామి, సహాయ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులుగా కూరేళ్ల నాగయ్య, కమిటీ సభ్యులుగా బొల్లెపల్లి నవీన్, సంఘపాక అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు,

## జూరాల ప్రాజెక్ట్ వలన

# ఎలాంటి ప్రమాదం లేదు

### బిఆర్ఎస్ నాయకులు

### ప్రభుత్వంపై అసత్య ప్రచారం

### మనుకోవాలి





మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధినీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. మత్స్య పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం ర్యాలంపాడు రిజర్వాయర్,ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు లను పరిశీలించిన అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి , రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ,జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలతో కలిసి విలేకరులతో మాట్లాడారు...

## మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్

# కార్యక్రమం ప్రారంభం




మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరస్వతిగూడా గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు ప్రారంభించారు. ఇందులో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య, టి పి సి సి.ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ:-దేశంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించడంతో వంట నూనెలలో స్వయం సమృద్ధిని సాధించవచ్చు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని తెలిపారు.కార్యక్రమం లక్ష్యాలు:ఆయిల్ పామ్ సాగు విస్తరణ,దేశీయంగా వంట నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధి,రైతులకు ఆదాయవృద్ధి,పర్యావరణ పరిరక్షణతో కూడిన సాగు.చేపట్టిన చర్యలు:ఆయిల్ పామ్ మొక్కల నాట్లు,ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు,రైతులకు శిక్షణ,అవగాహన కార్యక్రమాలు,అవసరమైన సబ్సిడీలు,మద్దతు నిధులు అందజేత.ఈ కార్యక్రమం ద్వారా మహేశ్వరం నియోజకవర్గం రైతులకు ఆర్థికంగా నూతన దిశను చూపుతుందని నేతలు తెలిపారు.

## దివ్యాంగుల పరికరాల అప్లై గడువు పొడిగింపు %-చీూ=ణ ×చీణ×ూా% కృతజ్ఞతలు...



ఖిల్లా ఘన్పూర్ మండల్ జూన్ 28 (మన సాక్షి గొంతు క ): పరికరాల కోసం దివ్యాంగుల దరఖాస్తులకు గడువును %చీూ=ణ ×చీణ×ూా% విజ్ఞప్తిమేరకు జూలై 5 వరకు పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య వర్మ గారికి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శైలజ గారికి %చీూ=ణ ×చీణ×ూా% రాష్ట్రకమిటి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఈరోజు %చీూ=ణ ×చీణ×ూా% జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ శబరిచావ్లాతో కలసి వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య వర్మ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శైలజ కి వినతిపత్రం అందించి గడువు పెంచాలని కోరడం జరిగింది.అనేక కారణాలరీత్య ఇప్పటికి వేలాదిమంది వికలాంగులు పరికారాలకోసం ధరఖాస్తులు చేసుకోలేదు. ముఖ్యంగా గ్రామీణాప్రాంతలకు చెందిన వికలాంగులకు సమాచారం అలస్యంగా చేరడంతో వారంత ధరఖాస్తులు చేసుకోలేకపోయారు. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది అర్హులు పరికరాల కోసం ప్రతి ఒక్కరి ధరఖాస్తు చేసుకునే అవకాశం దక్కుతుంది. వికలాంగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఫోర్త్ ఎస్టేట్‌పై ఫ్యాక్షన్ దాడి..!

**మహా న్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ శ్రేణుల దాడి**
**ఫోన్ వినిపింపుల వార్తలపై కక్షతో ఉన్మాదం**
**తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఘాటైన స్పందన**
**దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**





షాద్ నగర్. జులై 28(మన సాక్షి గొంతుక)హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేటు టీవీ ఛానెల్ మహా న్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ శ్రేణులు దాడికి దిగిన ఘటనను విలేకరుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మహా న్యూస్ ప్రసారం చేసిన కథనాలపై కక్షపూరితంగా ఈ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఇది కేవలం మీడియా సంస్థపై దాడి కాదు... ప్రజల హక్కుల కోసం పోరాడే ఫోర్త్ ఎస్టేట్‌ను ఉద్దేశించిన దుర్మార్గపు చర్య అని వ్యాఖ్యానించారు. విలేకరుల గొంతు నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్యాన్ని గాయపరచే విధంగా ఉంటాయని, ఇలాంటి చర్యలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ%ొ% "వాస్తవాలు ప్రజల ముందుకు తీసుకురావడమే మీడియా ధర్మం. అది ఎవరికైనా నచ్చకపోతే చట్టబద్ధంగా పరిష్కారం కోరాలి. కానీ విలేకరులపై దాడులు చేయడం అసహనానికి నిదర్శనం. ఇది చురకలు వేసే పత్రికల ధైర్యాన్ని అణచివేయాలన్న కుట్ర" అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, మహా న్యూస్ విలేకరులు తమ పాత్రను నిబద్ధతతో నిర్వర్తించారని, ఫోన్ వినిపింపుల వ్యవహారాన్ని సమగ్రంగా ప్రజల ముందుంచారని చెప్పారు. అలాంటి ఛానెల్‌పై దాడికి దిగడమంటే%ొ% నైతిక విలువలు కోల్పోయిన వారెవరో స్పష్టమవుతోందని విమర్శించారు.షాద్‌నగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, "మీడియా సంస్థలపై దాడులు జరగడం అంటే విలేకరులపైనే కాదు%ొ% ప్రజల హక్కులపైనా దాడి" అని తెలిపారు. "ఇది కేవలం ఒక ఆఫీసుపై రాళ్లు విసిరిన ఘటనగా కాకుండా, భావప్రకటన స్వేచ్ఛపై తూటా పేలిన ఘట్టంగా చూడాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టు నరసింహారెడ్డి మాట్లాడుతూ%ొ% "అభిప్రాయ స్వేచ్ఛను అణచివేయాలన్న ప్రయత్నాలు ప్రమాదకరమైనది. ప్రభుత్వం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఈ దాడిని స్వేచ్ఛా భావనలు కలిగిన ప్రతి పౌరుడు ఖండించాలని, విలేకరులు, పత్రికా సంస్థలు ఈ ఘటనను తేలికగా తీసుకోవద్దని, ఐక్యతతో గళం విప్పాలని పత్రికా వర్గాలు పిలుపునిస్తున్నాయి. ప్రజల వాణిపై దాడి జరిగిందంటే%ొ% అది ప్రజాస్వామ్యాన్ని గాయపరిచే ముష్కర చర్య అని గుర్తుంచుకోవాల్సిందే.

# గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

**.... గోంగుపల్లిశ్రీపాల్ బజరంగ్ దళ్ చేవెళ్ల**



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ చేవెళ్ల విశ్వస్య మాతరః సర్వసుఖప్రదఃలిగోమాత సకల దేవతా స్వరూపం. ఒక గోవును పూజించనంతమాత్రాన ముక్కోటి దేవతలను పూజించి నంతా ఫలితము వస్తుంది యజ్ఞ యాగాదులు. దేవీ దేవత ప్రతిష్ఠలు చేసినప్పుడు ముందుగా గోవుపూజ చేసి ప్రారంభించుతాం . పంచ గవ్యాధి వాసానికి. గోవు పాలు. గోవు పెరుగు. గోవుమూత్రము. గోవుపేడ. గోవునెయ్యి వాడుతాము. భగవద్బంధువులందరికీ తీర్థముగా ఇస్తాము. మన హిందూ బంధువులము అందరము కలిసి గోవులు కళేబరములకు గురికాకుండా గోవులను రక్షించుకుందాం. గోవులను కాపాడుకుందాం. గోశాలలు నిర్మిద్దాం. సకల దేవత అనుగ్రహం పొందుదాం. సీ,,గోమాత ముఖమును- పావనమని యెంచి, పూజలో నరించిన- పుణ్యమబ్బు, పూమాల వేసి- పూజించనంతనే, ముక్కోటి దేవుళ్ళు- ముందు నిలుచు, పాదములకు గంధ- పరిమళాలొ సగిన, వరములందించును- వాంఛ ధీర, నుదుట కుంకుమ- పసుపునొనరంగ దిద్దిన, సిరులను కురిజించు- శీఘ్రముగాను, తే,,అతివళ్ళందరి కారాధ్య- మవనీయందు, అట్టి గోమాత వర్ణించు- టలవి గాదు, ప్రేమతో సేవ చేసిన- పీడలలొదులు, భక్తితో పూజ చేసిన- ముక్తి కలుగు, జై గోమాత జై జై గోమాత.



## సెక్రెటరీ సురేఖ కి ధన్యవాదాలు తెలిపిన జి విజయకుమార్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 28 హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల చెక్కలోని గూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో నీటి వసతులు టాయిలెట్స్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను గమనించి సెక్రటరీ సురేఖ మేడం దృష్టికి విషయం తీసుకెళ్లిన వెంటనే స్పందించి నీటి సదుపాయాలను మరుగుదొడ్లు రిపేర్ చేయించిన సెక్రెటరీ సురేఖ మేడం కి ప్రత్యేక ధన్యవాదాల తెలిసిన కేటీఆర్ యువసేన జిల్లా అధ్యక్షులు జి విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరి అయిన నీటి వసతి లేక మరుగుదొడ్లు సరిగా లేక బాధపడుతున్న విద్యార్థిని విద్యార్థులను చూసి సెక్రటరీ సురేఖ మేడంకు ఫోన్ చేయగా వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల గుర్తింపును రద్దు చేయాలి..

**బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి.రమేష్..**

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 28 హైదరాబాద్ శ్రీ కళాశాల యాజమాన్యం పుస్తకాల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ,తక్షణమే కళాశాల గుర్తింపు రద్దు చేయాలని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి. రమేష్,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ డిమాండ్ చేశారు.శనివారం నాడు స్థానిక ఆదోని పట్టణంలోని సబ్ కలెక్టర్ గారి కార్యాలయంలో పరిపాలన అధికారిణి వసుంధర కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి.రమేష్,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని శ్రీ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటీ జేఈఈ మెయిన్స్ నీట్ పుస్తకాల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కళాశాల యాజమాన్యం అనుమతులు లేకపోయినా తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అక్షరాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన శ్రీ కళాశాల యాజమాన్యం తమ ఇష్టానుసారంగా రకరకాల పేర్లతో ఫీజులు దోపిడీ చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కళాశాలలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్న వాటిని సీజ్ చేయాలని ,కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకునేంతవరకు దశల వారి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు శివలోకేశ్,మహేష్,బి.డి.ఎస్.ఎఫ్ నాయకులు సాయి, యోహాను,విజయ్,చంద్ర, సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## బస్సు సౌకర్యం కల్పించండి

**నందిగామ మండల గ్రామాల ప్రజల వినతి**

రంగారెడ్డి, జూన్ 28 (మన సాక్షి గొంతుక)నందిగామ మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ నర్సప్పగూడ గ్రామ యువకులు శుక్రవారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం సమర్పించారు.నర్సప్పగూడ, బండోనిగూడ, బుగ్గోనిగూడ, చేగురు, అంతిరెడ్డిగూడ గ్రామాలకు ప్రస్తుతం ఎలాంటి బస్సు సేవలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యువకులు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు నడుచుకుంటూ వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.వినతిపత్రం అందుకున్న డిపో మేనేజర్ స్పందిస్తూ, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే తాత్కాలిక షెడ్యూల్ రూపంలో బస్సులు నడిపించేందుకు యత్నిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. గ్రామాలకు నిత్య బస్సు సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాలోత్ సురేష్ నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధిహైదరాబాద్ జూన్ 28 న్యూస్ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ జరిగింది ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నూతన కమిటీ నియామకంలో మానుకోట జిల్లా కురవి మండలం రాజోలు గ్రామం బాలుతండాకు చెందిన మాలోత్ సురేష్ నాయక్ ను సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు, ఈ పదవిలో మాలోత్ సురేష్ నాయక్ రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమాకానికి సహకరించిన జాతీయ కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ., ఈ రాష్ట్రంలో గిరిజన లంబాడీల సమస్యల కోసం పోరాడుతానని, రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా లంబాడాలకు అన్యాయం జరుగుతుందని వాటిని చూస్తూ సహించేది లేదని త్వరలోనే వాటిపై పోరాటం మొదలుపెడతానన్నారు. లంబాడీల పండుగలు, భాష, సాంప్రదాయం చాలా గొప్పవైనవని వాటిని పరిరక్షించే దిశగా జాతిని బిడ్డలను జాగ్రృతి పరిచి చైతన్య దిశగా నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గంలో లంబాడీలకు చోటు కల్పించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ రాష్ట్రంలో ఒక ప్రభుత్వాన్ని గద్దె ఎక్కించాలన్నా గానీ తిరిగి అదే గద్దె నుండి దించాలన్న అది లంబాడీల వల్లే సాధ్యమనే విషయాన్ని రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు గుర్తు పెట్టుకోవాలి అని గుర్తు చేశారు. గిరిజన లంబాడా జాతిని, జాతి బిడ్డల భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని లంబాడా సామాజిక వర్గానికి చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు నిస్వార్థంగా కృషి చేయాలని, అగ్రవర్ణ నాయకులకు ఊడీగం చేస్తూ బంజారా జాతి భవిష్యత్తును పణంగా పెట్టకూడదని సూచించారు.ఈ సందర్భంగా నూతన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజా నాయకుడికి పరామర్శ

**ఎమ్మెల్యే పల్లా ను పరామర్శించిన బచ్చన్నపేట మండల నాయకులు**

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఆరోగ్య ప్రదాత, విద్యాదాత ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి, వారిని పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించడం జరిగింది. వారు త్వరగా కోలుకొని జనాల్లోకి రావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, పులిగిల్లా పూర్ణచందర్, మాజీ సర్పంచులు నరెడ్ల బాల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ముసిని రాజు, మల్లవరం వెంకటేశ్వర రెడ్డి,వేముల సాగర్ గౌడ్, యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గందమల్ల నరేందర్,కంసాని మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, కర్నాల వేణుగోపాల్, బొమ్మేన సందీప్ గౌడ్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, అట్లా సందీప్ రెడ్డి, కోయడి శ్రీనివాస్ గౌడ్, కపర్తి హరిప్రసాద్, దసరాం శ్రీనివాస్, పారుపల్లి చంద్రమౌళి, పిడుగు మహేష్, బోడిగం శ్రీపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, గందమల్ల మహేష్,ముసిని శ్రీశైలం గౌడ్, రామాంజయులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రైవేట్ పనులకు పంచాయతీ వాటర్ ట్యాంకర్

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్తొండల గోపవరం గ్రామపంచాయతీతొర్లపాడు పాడు గ్రామంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ మోటార్ నీళ్లను రాజకీయ నాయకుల అండదండలతో ప్రైవేట్ వ్యక్తులకు వాటర్ ట్యాంక్ నీళ్లను వెయ్యి రూపాయలకు అమ్ముకుంటున్న అధికారులు గ్రామంలో రెండు రోజులుగా నీళ్లు లేక గ్రామ ప్రజలు అల్లాడుతుంటే డబ్బుల మీద ఉన్న ధ్యాస ప్రజా సమస్యల పైన లేక ధనార్జన ఆశగా ప్రజల కనీస అవసరాలను గాలికి వదిలేసి రాజకీయ నాయకులతో కుమ్మక్కైన పంచాయతీ సెక్రెటరీ వాటర్ అమ్ముకుంటున్నారని గ్రామ ప్రజలకు తెలిసి నిలదీయగా వాటర్ ట్యాంకర్ని తొండల గోపవరం గ్రామపంచాయతీ నర్సరీలో వదిలిపెట్టి వెళ్లిన ప్రైవేటు వ్యక్తులు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 26 జూన్ 2025

### నిర్దవెల్లికి బస్సు సౌకర్యం కల్పించకపోతే

# బస్ డిపో ఎదుట ధర్నా!



కేశంపేట, జూన్ 28 (మన సాక్షి గొంతుక)కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు బలమైన డిమాండ్ చేశారు. బస్సు సదుపాయం లేక విద్యార్థులు, గ్రామ ప్రజలు రోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. శనివారం వారు షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషను కలిసిన అనంతరం డిపో సీఐ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం నిర్దవెల్లి, శ్యామ్ రావు తండా ప్రాంతాలకు ఏ బస్సు సదుపాయం లేకపోవడం వల్ల, విద్యార్థులు ప్రయాణికులు లేమామిడి వరకు మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా షాద్‌నగర్ డిగ్రీ, జూనియర్ కళాశాలలకు వెళ్తున్న విద్యార్థులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కాలినడకపైనే ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వీరి కష్టాలు మరింత పెరిగిపోయాయని తెలిపారు.ఉదయం 8:00 గంటలకు నిర్దవెల్లి నుంచి, సాయంత్రం 4:00 గంటలకు షాద్‌నగర్ నుంచి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని, ఈ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బస్సు ఏర్పాటు చేయకపోతే విద్యార్థులను సమీకరించి షాద్‌నగర్ బస్ డిపో ఎదుట ఆందోళనకు దిగుతామని నేతలు హెచ్చరించారు.వినతిపత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు అవ్వారి ఉమాపతి, నాగరాజు, ఎండి ఆమేర్, శ్రీశైలం, ఖాజా పాషా, ముత్యాలు తదితరులు ఉన్నారు. విద్యార్థి సంఘాల తరపున నాయకులు కూడా వినతిలో భాగమయ్యారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల బతుకులు బట్టకట్టే ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని వారు కోరారు.

## టిజిఎస్పిసిడిఎల్ సీఎండీ ముషరాఫ్ ఫరూకిని కలిసిన బీజేపీ కార్పొరేటర్లు



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్,ఆకుల శ్రీవాణి,మహేందర్ టి జి ఎస్ పి సి డి ఎల్ సిఎండి ముషరాఫ్ ఫరూకి ని కలిసి పలు ప్రజాసంబంధిత సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మాట్లాడుతూ %-% రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో అనేక మంది లబ్ధిదారులకు పథకాలు అందడంలేదని తెలిపారు.ముఖ్యంగా సిజిజి సాఫ్ట్‌వేర్ లోపాలు,శాఖల్లో టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఈ సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు.అలాగే,3 ఫేస్ కన్వర్షన్ పనులు, కొత్త విద్యుత్ దండల (కరెంటు పోల్స్) ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి మరియు టి జి ఎస్ పి సి డి ఎల్ మధ్య సమన్వయ లోపం కారణంగా చెట్ల కొమ్మలు కత్తిరించిన తర్వాత గ్రీన్ వేస్ట్ తొలగించకుండా పడేయబడుతున్నదనీ,ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు.ఇంకా, ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత టి జి ఎస్ పి సి డి ఎల్ స్వీకరించాలని స్పష్టంగా తెలిపారు.కార్పొరేటర్ల వినతులను సానుకూలంగా స్వీకరించిన సిఎండి ముషరాఫ్ ఫరూకి,తక్షణమే ప్రత్యేక అధికారిని ద్వారా నివేదిక తెప్పించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

### మహా న్యూస్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య.. మహేష్ కుమార్ గౌడ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 28 హైదరాబాద్ బిఆర్ఎస్ కార్యకర్తలు మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య గా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మహా న్యూస్ ఆఫీస్ పై దాడి చేయడం నీతిమాలిన చర్యగా భావిస్తున్నానని పత్రికా విలువలు ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని ఆయన అన్నారు మీడియా ప్రసారాలు కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించదగిన పరిణామం కాదని దానికి పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాగా ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యాలయాన్ని పరిశీలించి దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తప్పును తప్పుగా ప్రజాస్వామ్యంలో ప్రజల ముందు ఉంచే బాధ్యత మీడియాదని వ్యక్తిగతంగా వార్తాలు వస్తున్నాయని కార్యకర్తలను రెచ్చగొట్టారని ఈ ఘటనలో కొంత మందినీ అరెస్టు చేశామని మిగతా వారిని త్వరలో పట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



### జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి: జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ శంకర్‌పల్లి మండల ఇన్చార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. మండలంలోని సంకేపల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు. వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మందకృష్ణ మాదిగ అందించారు. అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజల హృదయాల్లో నేటికి సజీవంగా బ్రతికున్న ఏకైన ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని, పోరాటాల ద్వారా జాతిని నడిపించాం.. గెలిపించాం, ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దామని, అందుకు నిర్మాణాత్మకంగా బలపడి పీడింపబడుతున్న వర్గం పక్షాన అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా దేశవ్యాప్త ఉద్యమంతో ముందుకు సాగుదామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతనమై మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని, ఉద్యమానికి సహకరించిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతగా సన్మానించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి దేశ్ పాండే శ్రీను, సంకెపల్లి గ్రామ అధ్యక్షులు భాను ప్రసాద్ పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కమిటీలు

### కల్వకోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో...ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మహేశ్వరం మండలం తూప్రాకుర్దూ, కల్వకోల్ గ్రామాలలో క్లస్టర్,కందుకూరు మండల్ కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ మరియు క్లస్టర్ సభ్యులు యస్ రాంరెడ్డి,యండి ఖాజామోనొద్దీన్, ఎన్ కృష్ణా రెడ్డి, అనిల్ సందర్శించి, గ్రామ నాయకులతో కలిసి పార్టీ విధివిధానాలపై, గ్రామ కమిటీ ,బూత్ కమిటీ , ఇందిరమ్మ కమిటీ , మహిళా కాంగ్రెస్ కమిటీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణం పలు వివరాలు,అలాగే గతం లోని స్థానిక ఎన్నికల ఫలితాలు మరియు జరగబోయే స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ ప్రకారం పోటీచేయబోయే అభ్యర్థుల వివరాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది.అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మైనార్టీ నాయకులు మహమ్మద్ గాయస్, మహమ్మద్ ఇలియాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోల్లూరి రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు యండి ఆదిల్,తిర్మల్ జంగయ్య,కమిటీ సభ్యులుఅశోక్,రమేష్,రవికుమార్,బొజ్జ కిష్టయ్య, గోపాల్ రెడ్డి,పోచయ్య,బావయ్య,యాదయ్య,పోలేపల్లి శ్రీనివాస్, పస్లాది హరికృష్ణ, ఇందిరమ్మకమిటీ సభ్యులు, గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ దామర్లపల్లి రాజు, సాయి కిరణ్, యండి మిస్కిన్ భాష, నేదునూరు పర్వేజ్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సైంటిస్ట్ రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థంగా

## బ్యాగులు,పెన్నులు పంపిణి



మనసాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు :గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు సైంటిస్ట్ అన్నెపర్తి రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థం శనివారం చామలేడు ప్రాథమిక పాఠశాలలో వారి సోదరుడు అన్నెపర్తి శివాజీ శర్మ విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,కంపాక్స్ బాక్స్ లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారి సోదరుడు కీర్తిశేషులు సైంటిస్ట్ రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధునిక వసతులు సమకూర్చిందని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి,ఎస్.ఐ పసుపులేటి మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారం జగదీశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయినులు లక్ష్మీ,,పద్మ,మాజీ చైర్మన్ డీ శంకర్,గ్రామస్తులు ముడుసు పెద్ద మల్లయ్య,మామిడి పెద్దులు,దాము యాలాద్రి,బొడ్డుపల్లి వేణు, వంగూరి రామచంద్రం,దోటి గణేష్,పగడాల మణిసూధన్,కట్ట శివ తదితరులు పాల్గొన్నారు

### మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ప్రభుత్వ భూముల వెతుకులాటలో కాలం వృథా చేస్తున్న రేవంత్ సర్కార్:



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ఎన్నో సంవత్సరాలుగా రైతులు వ్యవసాయం చేసుకుంటూ, కొందరు తమ భక్తిశ్రద్ధలతో ఆలయాలు నిర్మించుకున్నారు. అయితే తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఆలయాలకు వెళ్లే మార్గాలను కూడా అడ్డుకుంటుండటం తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది.గ్రామస్తుల ఆహ్వానం మేరకు నేడు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మామిడిపల్లి ప్రాంతాన్ని పరిశీలించారు. ఆలయాలను సందర్శించి, స్థానికుల సమస్యలను స్వయంగా వినిపించారు. అనంతరం హౌసింగ్ బోర్డు అధికారులతో మాట్లాడిన ఆమె, “ఇది ఏళ్ల తరబడి సాగుచేసే భూములు, ఇక్కడ ప్రజలు స్వంతంగా ఆలయాలు నిర్మించుకున్నారు. కనీసం ఆ ఆలయాలకు వెళ్లేందుకు దారులు నిర్బంధించడం ఎంతవరకు న్యాయసంగతమో ప్రభుత్వమే తేల్చాలి” అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే, తక్షణమే ఆలయాలకు రహదారి అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్శనలో స్థానిక మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



### పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో..తెలుగుజాతి గర్వకారణమైన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్, అల్కాపురిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన దూరదృష్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలను స్మరించుకున్నారు. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమైన నేత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిపిఐ మండల కార్యదర్శిగా

## పి.దేవేంద్ర గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహేశ్వరం%-%కందుకూరు 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఎస్‌విజె కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడింది.ఈ మహాసభలో మండల స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పి.దేవేంద్ర గౌడ్ మండల కార్యదర్శిగా,డి.బ్రహ్మచారి మండల సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.అంతేకాకుండా 21 మంది కౌన్సిల్ సభ్యులు,9 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు.మహాసభలో పలు కీలక తీర్మానాలు చేశారు. ముఖ్యంగా:పేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల పంపిణీ,కార్మికులకు కనీస వేతనాల అమలు,నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు,తుక్కుగూడలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు.ఈ తీర్మానాలను రాబోయే మూడేళ్ల కాలంలో అమలు చేయాలనే సంకల్పంతో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఎమ్మెల్సీ విజయశాంతిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజనాల శ్రీహరి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 28 హైదరాబాద్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష రాములమ్మ అని నగర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కొనియాడారు,శనివారం ఎమ్మెల్సీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి ని శ్రీహరిఅనుచరులతో కలిసి మర్యాదపూర్వకంగా బంజారాహిల్స్ లో ఆమె నివాసంలో కలిశారు.బొకేతో సత్కరించిన రాజనాల శ్రీహరి ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు స్టార్ ప్రచార రథసారథి ఇప్పుడు మనకు అవసరం ఉన్నది రాబోయే మంత్రి విస్తరణలో మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలి అని సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,కేసీ వేణుగోపాల్, మరియు మీనాక్షి నటరాజన్ కు రాజనాల విజ్ఞప్తిచేశారు. మంత్రి పదవిలో విజయశాంతిని చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షిస్తూన్నారని శ్రీహరి తెలిపారు.

## బీజేపి ఆధ్వర్యంలో వికసిత భారత్ కార్యక్రమం

### నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సుపరిపాలన వల్లే దేశం బాగుంది బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్







మన సాక్షి గొంతుక : భీమారం మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం భీమారం మండలం బీజేపి అధ్యక్షులు బోర్లకుంట శంకర్ అధ్యక్షతన వికసిత్ భారత్ మోది 11 ఏళ్ళ సుపరి పాలన మరియు రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా రాపర్తి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆలం బాపు రావడం జరిగింది రాపర్తి వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రమాబి వృద్ది కోసం రోడ్లు డ్రైనేజీలు వీది దీపాలకు నిధులు ఇస్తున్నారని మహిళ ఆత్మ గౌరవం కోసం మరుగు దొడ్లు ఉచిత గ్యాస్ మంజూరు చేశారని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు అందరు కలిసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు అనంతరం పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులు అయి గోదారి రాజన్న పార్టీలోకి చేరారు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించరు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, మాడెం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్, ఆకుదారి శెంకర్ దుర్గం కత్తెరసాల, కొత్తపెల్లి బూత్ అధ్యక్షులు దుర్గం జెనార్ధన్ సెగ్గెం సందీప్ ఆకుదారి మల్లేష్ అకుదారి చెంద్రయ్య దుర్గం మహేష్ దుర్గం వినోద్ మంతెన సుధాకర్ ఏల్పుల సతీష్ దుర్గం బాలయ్య అనపర్తి రాజం మేడి విజయ తదితరులు పాల్గొన్నారు

## శంకరన్నకు.. ధన్యవాదాలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసినచిక్కిరి శ్రీకాంత్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... చటాన్ రైల్వే బ్రిడ్జి దగ్గర ఉన్నటువంటి సమస్య గత 30 సంవత్సరాల నుండి వాహనాల రద్దీ ఎక్కువ ఉండడం వలన రాకపోకలకు అంతరాయం కలగడం అలాగే గంటలకొద్దీ రైల్వే గేట్ దగ్గర వాహనదారులు వేచి చూడడం జరుగుతూ వస్తుంది షాద్నగర్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి అక్కడ ఉన్న సమస్య పై ఉన్నత అధికారులకు.. తెలియపరచి వెంటనే చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి ఏర్పాటుకి రంగం సిద్ధం చేసినటువంటి వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే వాహనదారులకు కూడా ఈ యొక్క బ్రిడ్జి ధార ట్రాఫిక్ సమస్యలు తీరిపోతాయని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

## ఘనంగా పుట్టినరోజు వేడుక



మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ ముదిగొండ మండలం అమ్మపేట గ్రామ ఎస్సీ కాలనీ వాస్తవ్యులు మునగాల కొరివి వీరయ్య రంబయమ్మ ముద్దుల మనవడు మునగాల గోపాలరావు ఉమా దంపతుల గారాలపట్టి చిరంజీవి సోను సూద్ ప్రథమ జన్మదిన వేడుకలు తమ స్వగృహమునందు పాస్టర్ నామ్ పాల్ ఆధ్వర్యంలో ప్రార్థన పూర్వకంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గ్రామ ప్రజలు బంధుమిత్రులు తదితరులు పాల్గొని చిరంజీవి సోమసూద్ ను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు.

# రైతన్నను ప్రధానిగా చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే చెల్లింది!



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు పాములపర్తి వేంకట నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్‌లో అల్మాపురి చౌరస్తాలో పీవీ నరసింహారావు వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-పీవీ నరసింహారావు ఓ సాధారణ రైతు కుటుంబం నుంచి దేశ ప్రధాని పదవి వరకు ఎదిగిన మహానేత.1991లో దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యూహాన్ని మలిచారు. ఉమ్మడి మార్కెట్ విధానం,విదేశీ పెట్టుబడులకు దారి తీసిన విధానాలు,విదేశాంగ వ్యవహారాల్లో తెచ్చిన స్పష్టత దేశ అభివృద్ధికి పునాది వేశాయి.తెలంగాణ మట్టికి పుట్టిన పీవీ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన లాంటి గొప్ప నాయకుడిని స్మరించుకోవడం ప్రతీ భారతీయుని బాధ్యత.అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి,పున్న గణేష్ నేత,బండి మధుసూదన్ రావు,సురేష్,తలాటి రమేష్,రాజు నాయక్,ధనరాజ్ గౌడ్,యాదవ రెడ్డి,ముప్పిడి లింగస్వామి గౌడ్,పగడాల ఎల్లన్న,రామకృష్ణ గౌడ్,పగడాల శ్రీశైలం,ప్రేమ్ నాయక్,నబి,పెద్దవూర సైదులు,మహమ్మద్,సలీం, సంతోష్,జగన్నాథం,శ్రీనివాస్,సైదారావు,గంటి నరేష్,రఫీ,మహిళా నాయకురాళ్లు లక్ష్మి, రేణుక, మాధవి,మమత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.సరూర్నగర్, ఆర్కేపురం, హరిపురి, అల్మాపురి కాలనీల వాసులు, పెద్దలు పాల్గొని పీవీ కి ఘనంగా నివాళులు అర్పించారు.

## వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత

### అక్షరాస్యులుగా మారిన 3462 మంది నిరక్షరాస్యులు





మనసాక్షి గొంతుక : కాసిపేట్‌మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గఆదేశాల మేరకు కాసిపేట మండలంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వందరోజులలో 100% అక్షరాస్యత కార్యక్రమ మూల్యాంకనము ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ మూల్యం మొక్కన యొక్క ప్రశ్న పత్రాన్ని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చేతరాజుల దుర్గ ప్రసాద్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగింది అనంతరము పరీక్ష నిర్వహించడం జరిగింది కాసి పేట మండలంలోని 22 గ్రామపంచాయతీలలో 3462 మంది నిరక్షరాసులైన వయోజనులు పరీక్ష రాసి అక్షరాసులుగా మారడం జరిగింది కార్యక్రమ అధ్యక్షులు వయోజన విద్యాశాఖ ప్రాజెక్టు అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ చదువు కు వయసుతో సంబంధం లేదని ఏ వయసులోనైనా చదువుకోవచ్చు అని చదువుకున్న చదువు జీవితాంతం మనకు తోడుగా ఉంటూ అనేక సమస్యల పరిష్కారాన్ని చూపుతోందని తెలియజేశారు. చదువు మనకి ఆత్మస్థైర్యాన్ని ధైర్యాన్ని చైతన్యాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, మోసాలను అరికట్టే తెలివిని ఇస్తుంది అని తెలియజేశారు. చదువు ఇంతటితో ఆపకుండా రాత్రి బడులలో చదవడం రాయడం బాగా నేర్చుకున్న వయోజనులంతా %ూూూ% ద్వారా ఓపెన్ టెన్త్ ఎగ్జామ్స్ రాసి పాస్ కావాలని తెలియజేశారు. టెన్త్ పాస్ అయ్యి చదువు ఆపేసిన వాలంటీర్స్ కాసిపేట మండల వాసులు ఇంటర్ పరీక్ష రాయాలని ఇంటర్ పాస్ అయిన వారు ఓపెన్ డిగ్రీ చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల రెవెన్యూ అధికారి భోజన్న మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి సబ్ధర్ అలీ సెక్టోర్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి సత్తన్న డిఆర్పి బండ శాంకరి జనార్ధన్,%ూ్రావీ% వెంకటేశ్వర్లు, సెక్రటరీలు, ఇన్స్ట్రక్టర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ పంటల వల్ల అధిక లాభాలు



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు "తుమ్మల నాగేశ్వర రావు" , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యముందుగా ఎమ్మెల్యే మంత్రి శాలువా వేసి స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా నేడు రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని, రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు.అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటీ, రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లో ఉన్న మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆమె, సమస్యలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు త్రాగునీటి లభ్యత లేకపోవడం వంటి సమస్యలను వ్యక్తపరచగా, వెంటనే స్పందించిన ఆమె మౌలిక సదుపాయాల లేని పరిస్థితి ఆవేదనకు గురిచేస్తోంది అన్నారు. పక్కనే ఉన్న అంగన్వాడీ పిల్లలతో కాసేపు సరదాగా వారితో ముచ్చటించారు. పిల్లల ప్రకారంగా ఇస్తున్నటువంటి ఫుడ్డు మరియు ఇతర వివరాలు అడిగి మరీ తెలుసుకున్నారు కావలసిన సదుపాయాల గురించి తక్షణమే వారికి ఏర్పాటు చేయాలని చెప్పి స్థానిక నాయకులకి అప్పజెప్పి త్వరితగతులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బాధ్యత గలదిగా వ్యవహరించాలి. పాఠశాలలకు తక్షణమే తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, మల్లాపూర్ పాఠశాల హెడ్‌మాస్టర్, మాజీ కార్పొరేటర్ జనగే భారతమ్మ-కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సిల్వేరి సాంబశివ, శ్రీనివాస్ యాదవ్, కుక్కల పురుషోత్తం, కాల్వ గణేష్ ముదిరాజ్, బొర్రా మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. ఖలీల్ పాషా, సంధ నాగేష్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ యాంకర్ స్వేచ్ఛ. చిత్ర పటానికి నివాళి



తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్...టీ.న్యూస్ చానల్లో,న్యూస్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ అనే మహిళ జర్నలిస్ట్, శుక్రవారం రాత్రి బలవన్మరణానికి పలుపడిన ఘటనపై,శనివారం తిరుమలాయపాలెం మండలకేంద్రం.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ..యాంకర్ స్వేచ్ఛ మృతి జర్నలిజానికి తీరని లోటని అన్నారు.ఆమె కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, కోశాధికారి ఉబ్బని సుందర్ రావు,ఉపాధ్యక్షులు పోలేపొంగు నాగరాజు,కూరపాటి విజయ్,గౌరవ సలహాదారుడు మేకల నాగరాజు,సహాయ కార్యదర్శి యడవల్లి నాగరాజు,ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, కమిటీ సభ్యులు పెదముత్తం కనకరాజు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 29 జూన్ 2025

# జర్నలిస్టుల పరిస్థితి పై కార్యాచరణ చేపట్టాలి

## డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్

## గ్రామీణ జర్నలిస్టుల పరిస్థితికి అద్దం పడుతున్నాయని ఆవేదన

## పదిహేను రోజుల్లో నలుగురు జర్నలిస్టుల మృతి చెందడం బాధాకరం

## మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక

## నూతన అధ్యక్షుడిగా పార్వతి సురేష్,ప్రధాన కార్యదర్శి గా బండి రవి







మనసాక్షి గొంతుక : మంచిరియల్రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితులు చాలా ఆవేదనకరంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ వాపోయారు. గడచిన 15 రోజుల్లోనే నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడటం ఆవేదనకరమని ఆయన చెప్పారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా శనివారం అయిన జిల్లా కేంద్రానికి వచ్చారు. స్థానిక సీ-4 ఛానల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరుణాకర్ మాట్లాడారు. పత్రిక, మీడియా చానల్స్ యాజమాన్యాల లక్ష్యాలు, వేధింపులకు తాళలేక మానసిక ఒత్తిళ్లకు లోనై జర్నలిస్టులు మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆత్మహత్యలపై స్పందించి ప్రత్యేక కార్యచరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ విషయానికొస్తే జిల్లా కమిటీలు దాదాపు అన్ని మండలాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు మూడు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకొని అధికారికంగా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామని కరుణాకర్ వెల్లడించారు.కాగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పార్వతి రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు పరశురామ్, దుస్స శివప్రసాద్, ఈదునూరీ సారంగరావు ఆధ్వర్యంలో కమిటీ నియమించడం జరిగింది..నూతన జిల్లా కమిటీ ఇదేవర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా పార్వతి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ రవి గౌడ్ ను ఎన్నుకోగా కమిటీ సలహాదారులుగా బీరం రవి, మట్టే రవీందర్ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా కనుకుంట్ల వెంకట రాజ్, అల్లంల కుమార స్వామి, మామిడాల రవీందర్, పినుమల్ల గట్టయ్య, కోశాధికారిగా దేగ ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులుగా కంది రాజేష్, కొల్లూరి తిరుపతిని ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయి కమిటీ త్వరలో నియమించడం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ణాకర్ వివరించారు.

# సిఐ నర్సింహారాజు ఆధ్వర్యంలో బోనాల పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం




మన సాక్షి గొంతుక జూన్ 28 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ఈనెలలో జరగనున్న ఆషాఢం బోనాల జాతరకు ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవంచానియా సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో శాంతి సమావేశం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ స%శీ%స్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బొనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారిస్ఫూర్తితోఅందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తాగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు.మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విఘాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా పటేల్ రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని భారత రత్న పి.వి నరసింహారావు

## 104వ జయంతి వేడుకలు.




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారత రత్న పి వి నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణులిఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలకు రూపకల్పన చేసి.ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత దేశాన్ని ముందు వరసలో నిలిపిన దేశ భక్తుడు పి.వి నరసింహారావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని ప్రశంసించారు. 17బాషల్లో నిష్ణాతులు, రాజనీతిజ్నుడు, ప్రముఖ సాహితీ వేత్త, గ్లోబల్ ఇండియా సృష్టికర్త దివంగత పీవి నరసింహారావు చూపిన మార్గం దేశానికి ఆదర్శనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్లికిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్ మాజీ ఎంపీపీ మెండెం లలిత మధిర మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీకృష్ణ, పత్తిపరపు సంగయ్య, బొమ్మ కంటి హరిబాబు, బిట్ర ఉద్దండయ్య, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, కోట డేవిడ్, షేక్ రబ్బానీ, నూర్ మొహమ్మద్, సాలిక సురేష్, జాకీర్ హుస్సేన్, ఎర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ, బాహోట శ్రీనివాసరాజు, సిద్ధంశెట్టి సందీప్, దూదేకుల జానీ, దోర్నాల సునీల్, మెండెం ఎంకన్నలి మొదలవారు పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్ఛపై బీఆర్ఎస్ 'మహా' దారుణం..

## ఇది అత్యంత దారుణం: జర్నలిస్ట్ కేపి



మన సాక్షి గొంతుక/షాద్ నగర్పత్రికలు, చానళ్లు.. విషయాలను వెలుగులోకి తెస్తాయి.. వాటిలో తప్పులు ఉంటే కౌంటర్ ఇవ్వాలి.. లేదా ప్రశ్నించాలి.. న్యాయబద్ధంగా పోరాడాలి.. కానీ బీఆర్ఎస్ నాయకులు రాజకీయ గుండాలా వ్యవహరించారు.. పత్రికా స్వేచ్ఛపై దాడికి పూనుకున్నారు.. రాళ్లతో కొట్టి మహా టీవీ ఛానల్ కార్యాలయాన్ని బద్దలు చేశారు. రాజధాని వేదికగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేసిన ఈ పని పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ప్రస్తుతం ట్రెండిగ్ లో ఉన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మహా టీవీ ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం బీఆర్ఎస్ యువనేత, మాజీమంత్రి కేటీఆర్ కు వ్యతిరేకంగా ఉంది. దీనితో ఆగ్రహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా హైదరాబాదులోని మహా టీవీ ఛానల్ పై దాడి చేశారు. రాళ్లతో కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. నూటికి నూరుపాళ్ళు ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనని జనం విమర్శిస్తున్నారు. ఒకవేళ ప్రచురించిన కథనం తప్పుగా ఉంటే కౌంటర్ అవకాశం ఉంది. కానీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ గుండాలలా వ్యవహరిస్తూ ఆ పార్టీ వర్గాలు చేసిన పని ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిని జర్నలిస్టు సంఘాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. షాద్ నగర్ జర్నలిస్టు నాయకుడు కె.పి ఈ వ్యవహారం పై స్పందిస్తూ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని అన్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## గాజర్ల రవి అలియాస్ గణేష్ సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 28 హైదరాబాద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఎన్ కౌంటర్ లో మృతి చెందగా, శనివారం వెలిశాల గ్రామంలో నిర్వహించిన వారి సంస్మరణ సభలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.అనంతరం వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,గాజర్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సంస్మరణ సభలో ప్రాంతాలకు అతీతంగా వేల మంది తరలి రావడంతో వెలిశాల గ్రామం కిక్కిరిసిపోయింది.